

8లో..

# ఆన్ లైన్ లోనే సమస్యల పరిష్కారం

- మల్టీ పర్పస్ వర్కర్ల వేతన బకాయిల విడుదల
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క


వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 107
పేజీలు : 08 | వెల: రూ.5/-
గురువారం
జనవరి 16, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net


# కమలంలో.. ఉత్కంఠ



- జిల్లా దళపతి ఎవరో..?
- హనుమకొండ బీజేపీ అధ్యక్షుడికి పోటాపోటీ
- రేసులో పలువురు సీనియర్ నేతలు
- ఐదుగురి పేర్లతో జాతీయ నాయకత్వానికి చేరిన జాబితా
- వారం, పది రోజుల్లో ప్రకటించే అవకాశం

వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ అడుగులు వేస్తోంది. 2028 నాటికి పూర్తిగా క్రియాశీలం చేయడంతోపాటు ప్రజల మద్ధతు కూడగట్టి రాష్ట్రంలో అధికారం చేపట్టేలా పక్కా ప్లాన్ తో ముందుకు సాగుతోంది. అందులో భాగంగానే పోలింగ్ బూతు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ అధ్యక్షులను నియమించే పనిలో పడింది. ఇప్పటికే పోలింగ్ బూత్, పార్టీ మండల అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ పూర్తి అయిన నేపథ్యంలో ఇక జిల్లా అధ్యక్షుడి నియామకం కోసం కసరత్తు చేస్తోంది. అయితే హనుమకొండ జిల్లా అధ్యక్షుడి పదవి కోసం పలువురు పోటీ పడడంతో ఉత్కంఠ నెలకొంది. జిల్లా అధ్యక్షుడికే వరంగల్ పశ్చిమ అసెంబ్లీ టికెట్ ఇచ్చే అవకాశం ఉన్నందున పార్టీ పెద్దలు ఆచి, తూచి అడుగులు వేస్తున్నట్లు సమాచారం. అయితే జిల్లా అధ్యక్షుడి నియామయం కోసం ఇప్పటికే ఐదుగురి పేర్లతో సిద్ధం చేసిన జాబితాను జాతీయ నాయకత్వానికి పంపినట్లు ప్రచారం సాగుతోంది. మరో వారం, పది రోజుల్లో అధ్యక్షుడిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

- వరంగల్ వాయిస్, హనుమకొండ


వివరాలు 2లో..




8లో..

# ఆది దేవుడికి ఆరుద్రోత్సవం

అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు



8లో..

# ఫిబ్రవరి 12 నుంచి 15వరకు.. మినీ మేడారం

- జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్
- పనులు త్వరితగతిన పూర్తి చేయాలంటూ ఆదేశం



# అభివృద్ధికి సహకరించండి

కేంద్ర మంత్రులను కోరిన సీఎం రేవంత్

తెలంగాణలో చేపడుతున్న అభివృద్ధికి సహకరించాలంటూ పలువరు కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. గురువారం ఢిల్లీలో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తో రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి సీఎం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేశారు.

–వరంగల్ వాయిస్, ఢిల్లీ

# కమలంలో ఉత్కంఠ

- జిల్లా దళపతి ఎవరో..?
- హనుమకొండ బీజేపీ అధ్యక్షుడికి పోటాపోటీ
- రేసులో పలువురు సీనియర్ నేతలు
- ఐదుగురి పేర్లతో జాతీయ నాయకత్వానికి చేరిన జాబితా
- వారం, పది రోజుల్లో ప్రకటించే అవకాశం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా ఎవరు నియమితులవుతారనే ఉత్కంఠ పార్టీ నేతల్లో నెలకొంది. ఈ పదవి కోసం పలువురు ముఖ్య నేతలు పోటీపడుతున్నారు. ఇప్పటికే తాము బరిలో ఉన్నట్లు అధికారికంగా పార్టీ అధిష్ఠానానికి లేఖలు అందజేశారు. అయితే జాతీయ, రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వివిధ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ అగ్రనేతలకు చేరువైన వారు జిల్లా అధ్యక్షుడి పదవికోసం లాబీయింగ్ చేస్తున్నట్లు సమాచారం. సంస్థాగతంగా పెద్దఎత్తున మార్పులు, చేర్పులకు సిద్ధమైన బీజేపీ అందుకు తగ్గట్టుగానే గత కొద్ది రోజులుగా బూత్‌స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల ఏర్పాటు దిశగా సభ్యత్వ నమోదులను వేగవంతం చేసింది. గతంకంటే ఈసారి బీజేపీలో ఉత్సాహం తాండవిస్తోంది. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉండడం ఇందుకు ప్రధాన కారణం. ఈ నేపథ్యంలోనే పార్టీపరంగా లభించే పదవులన్నింటిలోనూ ఏదో ఒక దానిని సొంతం చేసుకోవాలనే కాంక్షే కొందరు కమల నాథుల్లో కనిపిస్తోంది.





### తీవ్ర పోటీ..

ప్రతీ మూడేళ్లకోసారి జిల్లా కమిటీని ఎన్నుకోవడం ఆనవాయితీ. భారతీయ జనతా పార్టీలో ఇంతకుముందెన్నడూ లేని రీతిలో ఈ సారి పదవులకోసం నేతల మధ్య పోటీ నెలకొంది. ఇప్పటికే రెండు పర్యాయాలు హనుమకొండ జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలను నిర్వర్తించిన రావు పద్మ తన ప్రాభల్యం కోల్పోకుండా ఉండేందుకు తాను చెప్పిన అభ్యర్థినే అధ్యక్షుడిగా నియమించాలని పట్టుపడుతున్నట్లు సమాచారం. అయితే ఎంతో కాలంలో పార్టీలోనే ఉంటూ పార్టీ అభివృద్ధికి శాయశక్తులా పనిచేస్తున్న సీనియర్లకు పార్టీ పదవి కట్టబెట్టాలన్న డిమాండ్ పెరుగుతోంది. సీనియర్ కార్పొరేటర్ చాడ స్వాతి భర్త చాడ శ్రీనివాస్ రెడ్డితోపాటు గురిజాల శ్రీరాంరెడ్డి, రావుల కిషన్, కొలను సంతోష్ రెడ్డి, దేవునూరి మేఘనాథ్, దేశిని సదానందం, కందగట్ల సత్యనారాయణ తదితరులు హనుమకొండ జిల్లా అధ్యక్ష పదవికి పోటీపడుతుండగా గుజ్జుల వసంత, గుజ్జుల మహేందర్ రెడ్డిలో ఎవరికో ఒకరికి అధ్యక్ష పదవి ఇవ్వాలని పట్టుబడుతున్నారు.

### పాత నాయకులకే..

బీజేపీ పార్టీ కార్యకలాపాల్లో సైద్ధాంతిక అంశాలకు ప్రాధాన్యం ఉంటుంది. ఏళ్ల పాటు పార్టీలోనే ఉంటూ సిద్ధాంతాలకు విలువ నిచ్చే పాత నాయకులకే అధ్యక్ష పగ్గాలు అప్పగించాలని ఓ వర్గం బలంగా వాదిస్తోంది. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రజలకు చేరువ కావాలంటే సీనియర్ నేతలకే నాయకత్వం అప్పగించాలని కోరుతున్నారు. అయితే ఇప్పటికే ఐదుగురి పేర్లతో తయారు చేసిన జాబితా జాతీయ నాయకత్వానికి చేరినట్లు ప్రచారం సాగుతోంది. దీంతో వారం, పది రోజుల్లో హనుమకొండ జిల్లా అధ్యక్షుడిని అధికారికంగా ప్రకటించేందుకు పార్టీ అధిష్ఠానం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిసింది.

# రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలి

- అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆర్ అండ్ బి, పోలీస్, రవాణా, వైద్య ఆరోగ్య, మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీకి తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఆర్అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కడిపికొండ ఆర్ఓబీ నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో గూడెప్పాడు వరకూ కొనసాగుతున్న పనులను పూర్తి చేసేందుకు ఆర్ అండ్ బీ అధికారులు కృషి చేయాలన్నారు. కటాక్షపూర్ వద్ద పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇక వడ్డేపల్లి జంక్షన్ నుంచి గోకుల్ నగర్ వరకు సిగ్నల్స్ పనిచేసేవిధంగా, విద్యుత్ లైట్లు వెలిగే విధంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారుల శాఖ గుడెప్పాడు జంక్షన్ వరకు రోడ్డు పనులను పూర్తి చేయాయడంతోపాటు సిగ్నల్స్ పనిచేసేలా చూడాలని, విద్యుత్తు దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో వాలంటీర్లను నియమించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

### పటిష్ఠ చర్యలు..:

**సీపీ అంబర్ కిషోర్ ఝా**



ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలన్నారు. యువత ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రోజురోజుకు వాహనాల వినయోగం పెరుగుతున్నందున అదేస్థాయిలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. డ్రంకెన్ డ్రైం, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ఎదురయ్యే ప్రమాదల పట్ల సమాజంలో అవగాహన పెరగాలన్నారు. ట్రాఫిక్ అంశాల పట్ల యువతలో చైతన్యం రావాలన్నారు. ప్రమాదాల బారిన పడిన వారికి గోల్డెన్ అవర్ గురించి తెలియజేయాలన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, అదనపు డీసీపీ సలిమా, ఆర్అండ్‌బి ఈఈ సురేష్, ట్రాన్స్‌పోర్టు, ఆర్అండ్.బి, పోలీస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రేపటి నుంచి పోలీస్ క్రీడలు

**వరంగల్ వాయిస్, క్రైం :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ మూడో వార్షిక గేమ్స్, స్పోర్ట్స్ మీట్ శుక్రవారం నుంచి అట్టహాసంగా ప్రారంభం కానున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన తెలిపారు. ఉదయం పది గంటలకు హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో క్రీడలు ప్రారంభమవుతాయన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోలీస్ క్రీడల్లో సెంట్రల్ జోన్, వెస్ట్ జోన్, ఈస్ట్ జోన్ తోపాటు, పోలీస్ అనుబంధ విభాగాలు, ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగాలకు చెందిన పోలీస్ క్రీడాకారులు 12 క్రీడాంశాల్లో పోటీ పడుతారని వెల్లడించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన పోలీస్ క్రీడాకారులకు క్రీడల ముగింపు రోజున బహుమతి ప్రధానం చేయడంతో పాటు వచ్చే నెలలో కరీంనగర్ లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ క్రీడా పోటీల్లో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా సీపీ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కోరారు.



# సాగు, తాగు నీటి అవసరాలు తీర్చాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం

**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** భూపాలపల్లి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న అన్ని పనులను నిర్దేశిత గడువులోపు పూర్తి చేసి రైతులకు సాగు, తాగు నీటి అవసరాలను తీర్చాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఇరిగేషన్, లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో పెండింగ్ ఉన్నటువంటి అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రైతులకు నిరంతరం సాగునీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని కోరారు. నీటి పంపిణీ వ్యవస్థను మెరుగుపరిచి రైతులకు భరోసా కల్పించడంలో ప్రజా ప్రభుత్వం దృష్టి సారిస్తుందని తెలిపారు. అదేవిధంగా, ఎస్సారెస్పీ డీబీయం–38, 31, 16 కాలువలతో పాటు అన్ని సాగునీటి కాలువల్లో పేరుకుపోయిన సిల్ట్ ను తొలగించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

# కోటక్ బిజ్ ల్యాబ్స్..

## యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ ఆవిష్కరణ

kotak

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ ప్రారంభ ఆదాయ దశ స్టార్టప్లకు సాధికారత కల్పించే లక్ష్యంతో తన సీఎస్ఆర్ ప్రయత్నాల క్రింద ఓ నూతన కార్యక్రమం అయిన కోటక్ బిజ్ ల్యాబ్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ ను ప్రారంభించిందని కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, సీఎస్ఆర్, ఈఎస్‌జీ హెచ్–హిమాన్షు నివ్సర్కర్ వెల్లడించారు. ఐఐఎంఏ వెంచర్స్, ఎన్ఎస్ఆర్సీ ఈఎల్, టి–హబ్ టాప్ ఇంక్యుబేటర్ల సహకారంతో, మెంటర్షిప్, మార్కెట్ యాక్సెస్, అడ్వైజరీ సహకారంతో సహా తగిన యాక్సిలరేషన్ కార్యక్రమాలను కోటక్ బిజ్ ల్యాబ్స్ అందిస్తుంది.

# ప్రతి సమస్య పరిష్కరించి తీరుతా..

**➲ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ప్రజల మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని, ప్రతి కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా తొడ్పాటు అందిస్తానని వరంగల్ పశ్చిమ నియోజవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం అధికారులతో కలిసి కాజీపేటలోని కడిపికొండ బ్రిడ్జి పరిశీలించారు. చాలా ఏళ్లుగా నిర్మాణం జరిగిన బ్రిడ్జ్ మరమ్మత్తులకు కావాల్సిన ప్రణాళికలను అధికారులు వెంటనే సిద్ధం చేయాలని అధికారులను కోరారు. మంజూరు చేసిన పనులపై కాంట్రాక్టర్లు అలసత్వం వహించడం పట్ల ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు.



కాజీపేటలో ఉన్న అన్ని డివిజన్లపై ప్రత్యేక దృష్టి ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో బస్తీ బాట ద్వారా నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లు అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సయ్యద్ విజయ్ శ్రీ, మాజీ కార్పొరేటర్లు అబుబకర్, సుంచు అశోక్, గుంటి కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకూస్, డివిజన్ అధ్యక్షులు అస్గర్, నాయకులు సీరిల్ లారెన్స్, మానస మధు, పసునూరి మనోహర్, ఇప్ప శ్రీకాంత్, పాలడుగుల ఆంజనేయులు, పోగుల సంతోష్, బుర్ర బాబు రావు,బిలాల్, విజయ్, శ్రీను, దువ్వ రాజు అధికారులు ఆర్డీఓ రమేష్ రాథోడ్, తహసీల్దార్ భావ్ సింగ్, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఎం డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ పరిశీలన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** డిస్ట్రిక్ట్ ఇమినైజేషన్ అధికారి (డీ.ఐ.ఓ) డాక్టర్.ఐ.ప్రకాష్ డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ను సందర్శించారు. డాక్టర్.ఐ.ప్రకాష్ మాట్లాడుతూ... శారీరక మానసిక బుద్ధి మాంద్యం, చెవిటి, మూగ, దంత వ్యాధులపై పలు సూచనలు చేశారు. అందించే సేవలపై డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ అందించే పలు సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా పలు ఆరోగ్య శిబిరాల ద్వారా కార్యక్రమాలు చేపట్టడం పేద, మధ్య తరగతి మానసిక ఇంటలెక్చువల్ డిజేబులిటీ గల రోగులకు, ప్రజలకు అందించే సేవలో మరింత ముందుండి మెడికల్ క్యాంపులతో సేవలు ప్రజలకు అందించాలని, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అన్ని రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ పీడియాట్రిషన్ డాక్టర్. మంజుల నాయక్, డెంటల్ సర్జన్ డాక్టర్ శ్రీలక్ష్మి, డైక్ మేనేజర్ మెరుగు అనిల్ కుమార్, ఫిజియోథెరపిస్ట్ పవన్ కుమార్, సైకాలజిస్ట్ ప్రశాంత్, డెంటల్ టెక్నీషియన్ నూర సంపత్ కుమార్, స్టాఫ్ నర్స్ హేమ, ఆడియాలజిస్ట్ వనజ, ల్యాబ్ టెక్నీషియన్ మాధవి, స్పెషల్ ఎడ్యుకేటర్ రమేష్, సోషల్ వర్కర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## 18న విద్యుత్ వినియోగదారుల సదస్సు

**వరంగల్ వాయిస్, దామెర :** మండల కేంద్రంలోని 33/1K సబ్ స్టేషన్ కు దగ్గర గల రైతు వేదిక లో ఈ నెల 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. దీనిలో భాగంగా పరకాలల్ సబ్ డివిజన్ పరిధిలో గల దామెర, పరకాల టౌన్, పరకాల రూరల్, (నడికూడ), అత్మకూర్, శాయంపేట మండలాల విద్యుత్ వినియోగదారులు పాల్గొని వారి విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు రాతపూర్వకంగా సీజీఆర్ఎఫ్ చైర్మన్ క అందజేయాలని కోరారు. ముఖ్యంగా వోల్టేజి హెచ్చు తగ్గులు, విద్యుత్ పునరుద్ధరణ, బిల్లింగ్ సమస్యలు, కాలిన ట్రాన్స్ ఫార్మర్ మార్చుట, నూతన వ్యవసాయ, గృహ, వాణిజ్య సర్వీస్ మంజూరు, అదనపు లోడు క్రమబద్ధీకరణ, సర్వీస్ కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు, తదితర సమస్యలపై వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యుత్ వినియోగ దారుల చైర్ పర్సన్ ఎన్ వి.వేణుగోపాల చారి, వెంమెంర్ టెక్నికల్ కె.రమేష్, మెంబర్ ఫైనాన్స్ ఆర్.చరణ్ రాజు, ఇండిపెండెంట్ మెంబర్ ఎం.రామారావు, సూపరింటెండెట్ ఇంజినీర్ వెంకటరమణ, డివిజనల్ ఇంజనీర్లు సొమ్యా నాయక్, విజేందర్ రెడ్డిలు, అన్నిసెక్షన్ల ఏఈడీ రాజు, చందులాల్, వెంకటేశ్వర్లు హిందూజు, రమేష్, ఏఏఓ(ఈఆర్ఓ) స్వాతి, విద్యుత్ సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. కాబట్టి, విద్యత్ వినియోగదారులు పాల్గొని వారి సమస్యలు పరిష్కరించుకోవాలని పరకాల సబ్ డివిజనల్ ఇంజినీర్ జె.దేవెందర్, దామెర ఏఈ గుర్రం రమేష్ తెలిపారు.

# విప్లవ కార్మిక సంఘాల విలీన సభను జయప్రదం చేయండి

**◆ ఘనంగా ఐఎఫ్ టీయూ పోస్టర్ ఆవిష్కరణ**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఈనెల 18న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగు విప్లవ కార్మిక సంఘాలైన రెండు ఐఎఫ్ టీయూల విలీన సభను జయప్రదం చేయాలని గురువారం కాశిబుగ్గ జంక్షన్ లో కార్మిక సంఘ నాయకులు, కార్యకర్తలు పోస్టర్ ఆవిష్కరించారు. ఐఎఫ్ టీయూ నాయకులు బండి కుమార్ స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నిర్మాణపరంగా వేర్వేరుగా కొనసాగుతున్న రెండు విప్లవ కార్మిక సంఘాలు విలీనం కావలసిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు .రోజురోజుకు పెరుగుతున్న కాంట్రాక్టీకరణ ఔట్ సోర్సింగ్ విధానాల వల్ల కార్మిక వర్గం నష్టపోతున్నదని భారత పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ విధానాల వల్ల కార్మిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. సంస్కరణ వాద కార్మిక సంఘాలకు ప్రత్యామ్నాయంగా సంఘటిత సమరశీల కార్మిక ఉద్యమాన్ని నిర్మించవలసిన బాధ్యత విప్లవ కార్మిక సంఘాలకే ఉన్నదని ఈ సందర్భంగా ఈ విలీన సభ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఐఎఫ్ టీయూ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ హాజరై ప్రసంగిస్తారని అలాగే వివిధ అంశాలపై ఐఎఫ్ టీయూ జాతీయ ఉపాధ్యక్షులు బూర్గుల



ప్రదీప్, జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు జాతీయ ఉపాధ్యక్షులు పి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, జనార్ధన్, సీతారామయ్య, కొక్కు సారంగపాణి తదితరులు మాట్లాడతారని ఆయన తెలిపారు. ఈ సభను జయప్రదం చేయాలని జిల్లా కార్మిక వర్గాన్ని ఆయన కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, రాచర్ల బాలరాజు, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఐఎఫ్ టీయూ నగర ప్రధాన కార్యదర్శి బన్న నర్సింగం, గద్దల ప్రభాకర్, సాంబయ్య, కిరణ్, రమేష్, రాజేష్, ఎండీ ఖాన్, హరిబాబు, ఎండీ అక్బర్, సుద్దాల వీరయ్యపాల్గొన్నారు.

## నిజాలను నిర్భయంగా చెప్పే వరంగల్ వాయిస్

**క్యాలెండర్ ఆవిష్కరణలో ఎస్ఐ సుధాకర్**



**వరంగల్ వాయిస్, టేకుమట్ల :** టేకుమట్ల మండల నూతన ఎస్ఐ దాసరి సుధాకర్ తో మండల జర్నలిస్ట్ సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో వరంగల్ వాయిస్ పత్రిక క్యాలెండర్ ను గురువారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ వరంగల్ వాయిస్ పత్రిక నిజాలు నిర్భయంగా రాస్తూ రోజు రోజుకు ప్రజలకి దగ్గరవుతుందన్నారు. జర్నలిస్టులు ప్రజలకు, నాయకులకు, అధికారులకు మధ్య వారధిలా వ్యవహారిస్తూ నిజాలు నిర్భయంగా రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొయ్యల చిరంజీవి, వరంగల్ వాయిస్ మండల జర్నలిస్ట్ సురేష్ యాదవ్(మండల ప్రెస్ క్లబ్ కోశాధికారి), మండల ప్రెస్ కమిటీ అధ్యక్షుడు నరేష్, ఉప అధ్యక్షుడు కుమార్, కార్యదర్శి సతీష్, నరేశ్, స్టేషన్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆరోగ్యమే మహాభాగ్యమని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుని డాక్టర్ల సూచనలు పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని హనుమకొండ సాయిబాబా మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ అన్నారు. గురువారం స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ వైద్య సేవా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. డాక్టర్ సిద్ధార్థ భక్తులకు వివిధ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయగా మందిర ధర్మకర్తలు నిమ్మల శ్రీనివాస్, రాకం సదానందం, ఇబ్బంది రాజు, సాయి స్మైల్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా డప్పు ప్రదర్శన



**వరంగల్ వాయిస్, దామెర :** ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డబ్బులు ప్రదర్శన అలాగే ఆ ప్రదర్శన విజయవంతం చేయడం కోసం ఈ నెల 20న మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొనబోయే వెయ్యి గొంతుల లక్ష డబ్బులు సన్నాక ప్రదర్శనను విజయవంతం చేయడానికి గురువారం లాదేళ్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల దామెర అధ్యక్షుడు గోవిందు రవికుమార్ మాదిగ ఆధ్వర్యంలో డప్పు ప్రదర్శన చేశారు. మాదిగ ఏబీసీడీ ఉపకులాలకు రిజర్వేషన్ ను, ఎస్సీ వర్గీకరణను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వరంగల్ అధ్యక్షుడు, డప్పు కళాకారుడు కేత పాక రాజ మాదిగ, గ్రామ అధ్యక్షుడు ఎమ్మార్పీఎస్ సంఘాల భరత్ ఆకునూరి రాజకుమార్ మాదిగ, సీనియర్ నాయకుడు చింతం జేమ్స్, లేదల్ల రవి మాదిగ, సంఘాల శేఖర్ మాదిగ, సంఘాల కుమార్ మాదిగ, స్వామి మాదిగ, సంఘాల సాంబరాజు మాదిగ, ఆకునూరి శరత్, లాదేల్ల బాబు, గ్రామ కళాకారుడు డబ్బు బృందం అధ్యక్షుడు చింతం రాజు మాదిగ, రవి మాదిగ, హనుమకొండ పవన్, హనుమకొండ ప్రమోద్ మాదిగ, పసునూరి రాకేష్ మాదిగ, సంఘాల రాజు మాదిగ, చింత సుధాకర్ మాదిగ, చింత ఎల్లయ్య, లాదేళ్ల సురేష్ మాదిగ, మాదిగ కుల పెద్దమనుషులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వాయిస్ పయనం నిత్య నూతనం

➲ క్యాలెండర్ ఆవిష్కరణలో ప్రముఖులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ వాయిస్ దినపత్రిక 2025 నూతన క్యాలెండర్ ను హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సిద్దోజు రాకేష్ ఆధ్వర్యంలో వైబ్రేంట్ అకాడమీ డైరెక్టర్ సీహెచ్. రాజేందర్ రెడ్డి, చైర్మన్ ఎస్.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ టి.శేషు, కోఆర్డినేటర్ జి.రాము ఆవిష్కరించారు.




అనంతరం లలిత సూపర్ స్పెషాలిటి హస్పిటల్ యాజమాని డా.. డి.మహేశ్వర్ వరంగల్ వాయిస్ 2025 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించి పత్రిక యాజమాన్యానికి, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. నూతన ఒరవడితో దూసుకెళుతున్న వరంగల్ వాయిస్ దినపత్రిక సమాజ హితం కోసం ముందుసాగాలని ఆకాంక్షించారు.

## బీజేపీ మండల అధ్యక్షుడిగా తిరుపతి యాదవ్



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** భారతీయ జనతా పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షుడిగా హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన మారం తిరుపతి యాదవ్ ఎన్నికైనట్లు రాష్ట్ర బీజేపీ సంస్థాగత ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ ఆదేశం మేరకు వరంగల్ జిల్లా బీజేపీ ఎన్నికల అధికారి వేముల నరేందర్ రావు ప్రకటించారు. సంస్థాగత ఎన్నికలలో భాగంగా భారతీయ జనతా పార్టీ ఎన్నికలు నిర్వహించింది. హసన్ పర్తి మండల కేంద్రానికి చెందిన మారం తిరుపతి యాదవ్ గతంలో 66వ డివిజన్ అధ్యక్షుడిగా వ్యవహరించారు. మారం గతంలో జరిగిన వరంగల్ కార్పొరేషన్ ఎలక్షన్స్, ఎమ్మెల్సీ, వర్ధన్నపేట శాసన సభ, వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో పార్టీ అభ్యర్థి విజయానికై కృషి చేశారు. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ మండల అధ్యక్షుడిగా తన నియామకానికి సహకరించిన బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జీఎస్సాఆర్



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలో ఎండీ మైనొద్దీన్–రజియా బేగం దంపతుల కుమార్తె సమ్రున్నిసా–అజీజ్ పాషాతొ జరిగిన వివాహానికి గురువారం భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, బాసని రవి, బాసని మార్కండేయ, చిందం రవి, చింతల రవిపాల్, ఎండీ హైదర్, వరదరాజు, వలుపదాసు వెంకటరమణ, వల్లెపు తిరుపతి, చిరంజీవి, పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతరలో బీజేపీ నేతలు




**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని ఊరుగొండ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర సందర్భంగా గురువారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, సీనియర్ నాయకులు మందు ఐలయ్య, కన్నబోయిన రాజయ్య యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్ లు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, వీసం రమణారెడ్డి, మండల బీజేపీ అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, మాదాపూర్ రతన్ కుమార్, గంకిడి బుచ్చిరెడ్డి, సూర చందర్, కొట్టే రమేష్, పడాల మధుకర్, త్రీ లోకేశ్వర్, ఆత్మకూరు మండలం అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మనోజ్ రెడ్డి,గోగుల సమ్మి రెడ్డి, గండు అన్వేష్ గౌడ్, సాంబారి చరణ్, చెల్పూరి రాజు, చెల్పూరి శ్రీనివాస్, గుణిశెట్టి శివ, శ్రీనివాస్, గండు ముఖేష్, గండు పరుశురాం, నూకల రవీందర్,కార్తీక్, కిసరి సంపత్, సాధు రాజు, ముత్యాల అర్జున్, ఉమేష్ నువ్వు చెప్పిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇన్స్ పైర్ యూత్ అధ్యక్షుడిగా మాడగాని నరేష్ గౌడ్



**వరంగల్ వాయిస్, రేగొండ :** ఇన్స్ పైర్ యూత్ అధ్యక్షుడిగా మాడగాని నరేష్ గౌడ్ నియమితులైనట్లు మాజీ అధ్యక్షుడు తడక శ్రీకాంత్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఇన్స్ పైర్ యూత్ నూతన కమిటీని నియమించారు. అధ్యక్షుడిగా మాడగాని నరేష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఎంజాల శివ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాడగాని నరేష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో యూత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించామని, ఇక నుంచి కూడా గ్రామంలో సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. తన మీద ఉన్న నమ్మకంతో పదవి అప్పగించిన యూత్ సభ్యులకు, పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు ఎంజాల అనిల్, మోటపోతుల నాగరాజు గౌడ్, గండి సుమన్, ఎంజాల భిక్షపతి, మాడగాని సురేష్, గండి నరేష్, మాడగాని విజయ్, బైరగాని రామకృష్ణ, మల్లెబోయిన శ్రీకాంత్, తాళ్లపల్లి రాజు, మడగని శివ, వెన్నల రాజు, తడక నవీన్, బొడ్డు రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైకి తప్పిన ప్రమాదం..



**వరంగల్ వాయిస్, కొత్తకొండ :** వరంగల్ మిల్స్ కాలనీ ఎస్సైగా పనిచేస్తున్న సురేష్ కొత్తకొండ వీరభద్ర స్వామిని దర్శించుకునేందుకు వెళుతుండగా కారు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. కొత్తపల్లి శివారులో టిప్పర్ ను తప్పించబోయి ఎస్సై కారు పల్టీలు కొడుతూ పొలాల్లోకి దూసుకెళ్లడంతో ఎస్సైకి చిన్న చిన్న గాయాలయ్యాయి. ఈ ఘటనలో ఎస్సై క్షేమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపికైన డాక్టర్ కీర్తి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరానికి చెందిన డాక్టర్. కీర్తి సతీష్ కుమార్ గత 32 ఏళ్లుగా సామాజిక, సాంస్కృతిక, కళారంగానికి చేస్తున్న సేవల కృషికి గాను ఈనెల “21 జనవరి, 2025న విజయవాడలో నిర్వహిస్తున్న అవార్డ్ ప్రోగ్రామ్ లో ఈ “తెలుగు కీర్తి” ప్రతిభా పురస్కారాన్ని అందుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన “శ్రీశ్రీ కళావేదిక” సాంస్కృతిక సేవా సంస్థ నుంచి ఈ అవార్డును అందుకోవాలని ఆహ్వానం పంపారని డాక్టర్.కీర్తి గురువారం ఎంజీఎం హాస్పిటల్ లో తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ సీఈవో డాక్టర్. కతిమండ ప్రతాప్ కు, వారి సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడల్లో సత్తా చాటిన రఘునాథపల్లి యువకులు

### ఉమ్మడి జిల్లా కబడ్డీ క్రీడల్లో తృతీయ బహుమతి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** అంతరించిపోతున్న కబడ్డీ క్రీడకు మళ్లీ పూర్వ వైభవం తెచ్చేందుకు యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంలో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన యువకులు తమ ప్రతిభ చాటి మూడో స్థానంలో విజయం సాధించారు. కబడ్డీ క్రీడకు మళ్లీ పూర్వ వైభవం తెచ్చేందుకు యువకులు తమ ప్రతిభ కనపరిచినందుకు వారిని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ జి.కుమార్, వైస్ కెప్టెన్ కె.నాగరాజు, రాకేష్, సాగర్, నవీన్, ప్రభాస్, అతిథి చరణ్, సాయికుమార్, సాయిరాజ్, దినేష్, విజయ్, బన్నీ, కబడ్డీ కోచ్ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## 19న ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు చల్ల వెంకన్న అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో చల్లా వెంకన్న మాట్లాడుతూ ఈనెల 19న డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో మహబూబాబాద్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేపడుతున్న ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన ఉద్యమకారులు పెద్ద ఎత్తున కదిలి వచ్చి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. గత ఎలక్షన్లలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని, ప్రతి ఉద్యమకారుడిని గుర్తించి ప్రస్తుతం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకంలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



ఉద్యమకారుల ఫోరం మండల కోశాధికారి గరుగు రాజు, మండల సహాయ కార్యదర్శి ఎండీ గఫార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముదురకోళ్ల నాగరాజు, మండల సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలు బరిగల విజయ, కత్తుల శ్రీను, నాగరాజు, బొట్ల మధు, వి.రమేష్, హర్షం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దేవిలో ఘనంగా విబా 2.0

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్యార్థులను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగాలు కల్పించే స్థాయికి తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో వాగ్దేవి ఇంజినీరింగ్ కాలేజీలో విబా 2.0 ఘనంగా ప్రారంభమైంది. ఈ సంవత్సర కాలంలో వాగ్దేవి ఇంజినీరింగ్ కాలేజీ, వాగ్దేవి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీ, మేనేజ్ మెంట్ కళాశాలల విద్యార్థులను పారిశ్రామిక వేత్తలుగా (ఇంట్రిప్రెన్యూర్ లు)గా మలిచేందుకు గత కొన్ని సంవత్సర కాలంగా వాగ్దేవి ఇంక్యుబేటర్ అండ్ బిజినెస్ ఆక్సిలరేషన్ (VIBA విబా) ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు జరిగాయి. ఫౌండర్స్ లాబ్ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారి ఆలోచనలను కమర్షియల్ బిజినెస్ లుగా మలచడం జరిగింది. ఈ సంవత్సర కాలంలో విబా 60 మందికి పైగా విద్యార్థులు తమ ఆలోచనలను ఎంటర్ప్రెన్యూర్షిప్ వైపు మళ్లించగలిగారు. ఈ క్రమంలో 15 మంది విద్యారులు విభా






సహకారంతో పూర్తిస్థాయి బిజినెస్ లుగా తీర్చిదిద్దుకోగలిగారు. ఇదే క్రమంలో అనేకమంది విద్యార్థులు తమ కెరీర్ ను ఎంట్రప్రెన్యూర్ షిప్ వైపు మళ్లించగలుగుతున్నారు. ఈ నేషనల్ స్టార్ట్ అప్ దినోత్సవం నాడు, ఈ సందర్భంగా వాగ్దేవి కళాశాలల సంయుక్త కార్యదర్శి డాక్టర్ సత్యపాల్ రెడ్డి హాజరై విబా ద్వారా 15 మంది విద్యార్థులకు 2.5 లక్షల ప్రోత్సహక పెట్టుబడి అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిలిటీ ఎలక్ట్రిక్ కంపెనీ సీఈఓ రాజా గయం, మోనిత్ర హెల్త్ కేర్ సీఈఓ రవి భోగు హాజరై ప్రారంభించడం విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కె. ప్రకాష్, సయ్యద్ ముస్తాక్ అహ్మద్, కమల్ యాదవ్ లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపతి రావు, డీన్ శశిధర్, విబా డైరెక్టర్ డాక్టర్ శాంత థౌతం, సీఈఓ సలీమ్ జివానీ, ఫౌండర్స్ ల్యాబ్ సీఈఓ శకుంతల, వివిధ విభాగాధిపతులు, విబా విద్యార్థుల బృందం సభ్యులు పాల్గొన్నారు.

## అట్టహాస్టంగా ముగిసిన క్రీడా పోటీలు



**వరంగల్ వాయిస్, కేసముద్రం :** మండలంలోని తాళ్లపూసపల్లి యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలు గురువారంతో ముగిశాయి. కబడ్డీ, ముగ్గుల పోటీలు నిర్వహించగా కబడ్డీ ట్రోఫీ విజేతగా గాంధీనగర్ గ్రామానికి చెందిన క్రీడాకారులు కైవసం చేసుకున్నారు. ద్వితీయ బహుమతిగా తాళ్లపూసపల్లికి చెందిన అబీ టీం గెలుపొందింది. కాగా మొదటి బహుమతి రూ.10వేల నగదును ఎస్కేఎస్ అకాడమీ అధినేత బలవంతుల సాయిరాజ్ అందజేశారు. ద్వితీయ బహుమతి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు బండి శ్రీను రూ.5వేలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు గొర్రె వెంకన్న, మొగులగాని సుధాకర్, రాచర్ల రాములు, కాలేరు వెంకన్న, గొడిశాల వెంకన్న, యూత్ కమిటీ సభ్యులు వల్లాల రాజేందర్, వల్లాల శ్రావణ్, వంగ సురేందర్, మెంచు మునేష్, వంశీ, శీలం సుబాష్, నరేష్, వేణు, మనోజ్, సాయి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ పర్వతారోహణ క్యాంప్ కు ఎన్సీసీ కాడెట్స్ ఎంపిక



**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్థానిక లాల్ బహుదూర్ కళాశాల ఆర్మీ పదవ తెలంగాణ బెటాలియన్ ఆర్మీ విభాగం నుంచి ఇద్దరు గర్ల్స్ ఎన్సీసీ కాడెట్స్ నేషనల్ పర్వతారోహణ క్యాంప్ కొండవీడు ఫోర్ట్ ఆంధ్ర ప్రదేశ్ కు ఎంపికై గురువారం వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డీహెచ్ రావు తెలిపారు. ఈ క్యాంపు 16 నుంచి 23 వరకు గుంటూరు జిల్లాలోని కొండవీడు ఫోర్టులో నేషనల్ గర్ల్స్ ట్రెక్కింగ్ క్యాంపు జరుగుతున్నట్లు ఈ క్యాంపుకు కళాశాల నుంచి ఇద్దరు గర్ల్స్ కడెట్స్ బి.సృజన బీఎస్సీ ఫైనల్ ఇయర్, యు.సంతోషి బీకాం ఫైనల్ ఇయర్ వెళ్లినప్పుట్లు తెలిపారు. వీరు కళాశాలకు, వరంగల్ కు, తెలంగాణకు ప్రతిభ చూపి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నేషనల్ పర్వతహరోన పాల్గొనేందుకు వెళ్లిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారిని కళాశాల మేనేజ్ మెంట్ చైర్మన్ ప్రొఫెసర్ భాగ్య నారాయణ, సెక్రెటరీ ఎన్.వినయ్ కుమార్, ఉస్మానియా గ్రాడ్యుకేషన్ హైదరాబాద్, ఎగ్జిబిషన్ సొసైటీ హైదరాబాద్ వారు అభినందించారు. నేడు క్యాడెట్లు ఉదయం కొండవీటికి బయలుదేరారని ప్రిన్సిపాల్ తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. రాజేందర్ రెడ్డి, కెప్టెన్ డాక్టర్ ఎం. సదానందం సీనియర్ క్యాడెట్లు పాల్గొన్నారు.

# వైద్యులు సమయపాలన పాటించకుంటే చర్యలు

### ◆ ఎమ్మెల్యే మురళి నాయక్

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా ఆసుపత్రిలో విధులు నిర్వహించే వైద్యులు సమయపాలన పాటించకపోవడంపై ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి సమయ పాలన పాటించని వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ హెచ్చరించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో కిడ్నీ అనారోగ్య బాధితులకు 10 పడకల డయాలసిస్ సేవలు, మృత దేహాలను భద్రపరిచే 4 ఫ్రీజర్ బాక్సులను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావుతో కలసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న అనారోగ్య బాధితులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా డయాలసిస్ సేవలను రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రిలో వైద్య సేవలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. డయాలసిస్ సేవలు అందించిన సీఎం రేవంత్



రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి రాజ నరసింహలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. డబ్బులు ఇచ్చి చేతులారా జబ్బులు కొని తెచ్చుకుంటున్నారని, ఆరోగ్యకరమైన అపరమిత ఆహారం తీసుకోవడంతో పాటు ప్రతిరోజూ నడక, వ్యాయామంతో కిడ్నీ వ్యాధిని నివారించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య శాఖ అధికారి మురళీధర్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, ఆసుపత్రి సుపరింటెండెంట్ శ్రీనివాస్ నాయక్, వైద్య అధ్యాపకులు, వైద్యులు డాక్టర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని రాజపేట అంబేద్కర్ సెంటర్ 18వ వార్డులోని ఏకు రవి కుమారుడు ఏకు ప్రశాంత్ బుధవారం అనారోగ్యంతో మరణించారు. గురువారం పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి, వారి అంతక్రియల్లో పాల్గొన్నారు. ఆయన వెంట స్థానిక కౌన్సిలర్ ఏకు రాజు, కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, యూత్ నాయకులు మచ్చ సుమన్, ఏకు బొబ్బిలి, మేకల దేవరాజ్, మడికొండ చంగల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మీసేవ వెబ్ సైట్ పట్ల జాగ్రత్త

### జిల్లా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సమాజి దేవేందర్



**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రభుత్వం కొత్త మీసేవ సెంటర్లను ఏర్పాటు చేయబోతుందని, అందుకు మీసేవ వెబ్ సైట్ లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని వస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే మీసేవ సెంటర్ నిర్వాహణ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సందేశం పంపుతూ మోసగాళ్లు నకిలీ మీసేవ పోర్టల్ ను కూడా రూపొందించారని తెలిపారు. ఆ పోర్టల్ లో నమోదు చేసుకోవాల్సిందిగా సందేశం పంపుతున్నారని, ఈ విషయమై కేసు నమోదై దర్యాప్తు జరుగుతోందని, నకిలీ వెబ్ సైట్ ను బ్లాక్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ నకిలీ వెబ్ సైట్ కి ఎలాంటి వ్యక్తిగత సమాచారం ఇవ్వవద్దని, డబ్బులు చెల్లింపు చేసి మోసపోవద్దని ఆయన తెలిపారు.

## నియోజకవర్గ ప్రజల తలలో నాలుకల ఉంటా

### మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు



**వరంగల్ వాయిస్, రేగొండ :** మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన రేగొండ మాజీ ఎంపీపీ బొమ్మ సమ్మయ్య గౌడ్ తమ్ముడు బొమ్మ సాంబయ్య గౌడ్ 11వ రోజు కార్యక్రమానికి, గుడేపల్లి గ్రామానికి చెందిన నిమ్మల బాబు రావు తల్లి నిమ్మల రాధమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ వరంగల్ ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు పరామర్శించారు. ఈ సందర్భంగా సమ్మారావు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజక వర్గ ప్రజలు ఎలాంటి ఆపదలో ఉన్నా కూడా ఆదుకునేందుకు ముందుంటానని, వారి తలలో నాలుకగా మెదులుతానని అన్నారు.

## పార్థీవ దేహానికి మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రద్ధాంజలి



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని 18వ వార్డు రాజీపేట్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకులు ఏకు ప్రశాంత్ అనారోగ్యంతో నిన్న మరణించారు. నేడు వారి పార్థివ దేహాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట కౌన్సిలర్స్ మార్క ఉమాదేవి రఘుపతి, శనిగరపు రజినీ నవీన్, ఏకు రాజు, వివిధ వార్డుల అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# బేధాలు లేకుండా కలిసి పని చేయాలి

## రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు మాలోత్ నెహ్రూ నాయక్



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** కాంగ్రెస్ పార్టీలో కొత్త పాత బేధాలు లేకుండా కలిసి పని చేసి స్థానిక ఎన్నికల్లో పదవులు అందుకోవాలని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ అన్నారు. గురువారం మండలంలోరి చిల్కోడు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామసహాయం వర్ధరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తుల రాజు కుటుంబానికి పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న లాయర్ రవీందర్ ను పలకరించారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడారు. మానుకోట జిల్లా కాంగ్రెస్ ఆది నాయకుల మధ్య ఎటువంటి తారతమ్యాలు లేవని, ఇది గ్రహించి కార్యకర్తలు మసులుకోవాలన్నారు. స్థానిక సంస్థలు మున్సిపాలిటీతో పాటు సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ పదవులు గెలుపొందాలని సూచించారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు హోదాలో జిల్లా అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యకర్తలకు ఎటువంటి సమస్యలు ఉన్న తనతో కలిసి పంచుకోని పరిష్కరించుకోవాలని కోరారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు డీఎస్ జగదీష్ డోర్నకల్, అనంతుల ఉపేందర్ గౌడ్, మాధ శ్రీనివాస్, హరి కృష్ణ, ఖాదర్ బాబా, నాని, విజయ్, భద్రు నాయక్, సుశీల్ తదితరలు పాల్గొన్నారు.

# అధిక స్నేహితులతోనే మిక్కిలి ఆయుష్షు

## ఆత్మీయ సమ్మేళనంలో కాకతీయ గురుకుల పూర్వ విద్యార్థులు



**వరంగల్ వాయిస్, రేగొండ :** మానవుడి ఆరోగ్యవంతమైన జీవితానికి స్నేహం ఎంతగానో దోహదపడుతుందని కాకతీయ గురుకుల విద్యాలయం పూర్వ విద్యార్థులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాకతీయ గురుకుల విద్యాలయంలో 2009-2010 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురువులు నరసయ్య, జానీ, రజనీకర్, రమేష్, ప్రభాకర్, రజినీకర్, కోటి, సందీప్ లు హాజరై విద్యార్థులకు భవిష్యత్ గురించి ఉపన్యాసమిచ్చారు. విద్యార్థులు తమ విద్యా సంవత్సరంలోని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు పాఠశాలతో ఉన్న అనుభూతులను స్మరించుకుంటూ తాము జీవితంలో ఎదిగిన విధానాన్ని గురించి ముచ్చటించారు. జీవితంలో తమకు ఎదురైనా ఒడిదొడుకులను, కష్టసుఖాలను పాలుపంచుకున్నారు. స్మరించుకుంటూ చివరిగా ఆత్మీయతను పంచుకుంటూ కార్యక్రమానికి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

**వరంగల్ వాయిస్, రేగొండ:** మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మతుల కారణంగా రేపు (శుక్రవారం)విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు రేగొండ విద్యుత్ అధికారులు తెలిపారు. వినియోగదారుల నిరంతర విద్యుత్ సరఫరా కోసం మరమ్మత్తులు చేపడుతున్నట్లు దీంతో రేపు తిరుమలగిరి, నారాయణపూర్, చెన్నాపురం గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు అలాగే గడిపల్లి, రావులపల్లి, పెద్దంపల్లి గ్రామాలకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వారు తెలిపారు. వినియోగదారులు గమనించి అధికారులకు సహకరించాలని వారు కోరారు.

# వివాహిత దారుణ హత్య

- చంపి ఇంటి ఆవరణలో పూడ్చిన వైనం
- నిందితులు భర్త, అత్తామామ పరార్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని సిగ్నల్ కాలనీలో భర్త, అత్తమామ , ఆడపడుచు కలిసి ఓ వివాహితను కిరాతకంగా హతమార్చి ఇంటి ఆవరణలో గొయ్యి తీసి పూడ్చివేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి పరిశీలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చెత్త కాగితాలు ఏరుకుంటూ జీవనం గడుపుతున్న కాటి లక్ష్మి-రాములు దంపతులు వీరి కుమారుడు, కోడలు గోపి -నాగమణి , కూతురు,అల్లుడు దుర్గా-మహేందర్ తో కలిసి భూపతి అంజయ్య ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. కొంత కాలం క్రితం గోపి నాగమణిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. వీరు కొన్ని రోజులుగా ఘర్షణ పడుతున్నారు. ఈ క్రమంలో వారం రోజుల క్రితం నాగమణిని అత్తింటి వారంతా కలిసి హత్య చేసి అనుమానం రాకుండా ఇంటి ఆవరణలో గొయ్యి తీసి మృత దేహాన్ని గొయ్యిలో పూడ్చి వేసి, ఎవరికి అనుమానం రాకుండా ఆ గొయ్యి వరకే పేడతో అలుకు చల్లి వదిలేశారు. వారం రోజుల నుంచి నాగమణి కనిపించకపోవడంతో చుట్టుపక్కల వారు నాగమణి ఎటు వెళ్లిందని ఆరా తీశారు. మృతురాలు కుటుంబ సభ్యులు పొంతన లేని సమాధానాలు చెప్పారు. ఆ ఇంట్లోని చిన్నపిల్లలను అడుగగా నాగమణి చంపి గొయ్యి తీసి పాతి పెట్టారని ఇరుగుపొరుగు వారికి పిల్లలు అమాయకంగా చెప్పారు. దీంతో కాలనీ వాసులు కుటుంబ సభ్యులను గట్టిగా నిలదీయడంతో ఇంటికి తాళం వేసి గుట్టుచప్పుడు కాకుండా ఉడాయించారు. దీంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తహశీల్దార్ సమక్షంలో త్రవ్వకాలు జరిపి మృతదేహాన్ని వెలికి తీసి పంచానామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. పోస్టు మార్టం నివేదిక అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# గులాబీ ఇచ్చి.. అవగాహన కల్పించి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని తొర్రూరు ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు గులాబీ పూలు పంచి అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో చెప్పారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జనవరి 1 నుంచి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని డీటీఓ జైపాల్ రెడ్డి, సీఐ సర్వయ్య, మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు అర్హుల వెరిఫికేషన్



**వరంగల్ వాయిస్, దామెర :** ప్రభుత్వం ఈ నెల 26 నుంచి అమలు చేసే నాలుగు ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలైన రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల మంజూరీ, ఇందిరమ్మ ఇండ్లు, భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భాగంగా గురువారం స్పెషల్ ఆఫీసర్ కేవీ.రంగాచారి ఆధ్వర్యంలో దామెర మండల కేంద్రంలో రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులకు సంబంధించి ఫీల్డ్ వెరిఫికేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సంపత్, పంచాయతీ కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, ఏఈఓ జగదీశ్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ సారంగం, కారోబార్ బొబ్బిలి తదితరులు పాల్గొన్నారు.


# వైన్ షాపుల సిండికేట్ అరికట్టాలి

- బెల్ట్ షాపులను మూసివేయాలని వినతి



**వరంగల్ వాయిస్, రేగొండ :** మండల కేంద్రంలోని వైన్ షాపుల నిర్వాహకుల సిండికేట్ అరికట్టాలని, అధిక ధరలకు మద్యాన్ని అమ్ముతున్న వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో బెల్ట్ షాపులను మూసేయాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రేగొండ మండల తహసీల్దార్ శ్వేతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.తిరుపతి మాట్లాడారు. విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహణ జరుగుతూ మద్యాన్ని అధిక రేట్లకు అమ్ముతూ దోచుకుంటున్న, వైన్స్ షాపులు, బెల్టు షాపులపై చర్యలు తీసుకొని వాటిని మూసివేయాలన్నారు. నిబంధనలు పాటించని వైన్ షాప్ పై చర్యలు తీసుకోవాలని, వైన్ షాపు నిర్వాహకులు సిండికేట్ గా ఏర్పడి అక్రమ దందా చేస్తున్నారని, బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ అధిక ధరలకు మద్యాన్ని అమ్ముతూ దోచుకుంటున్నారని మండిపడ్డారు. వైన్స్ షాపుల్లో కొన్ని బ్రాండ్లకు కృత్రిమ కొరతను సృష్టిస్తూ, బెల్ట్ షాపులకు సప్లై చేస్తున్నారు. వైన్ షాపులో యజమానులు అధిక ధరలకు బెల్టు షాపులకు మద్యం సరఫరా చేయడం, బెల్టు షాపుల నిర్వాహకులు వాటిపై రేట్లు పెంచి అమ్మడం జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంలో అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. అధికారులు నిర్లక్ష్యం వల్లే బెల్ట్ షాపులు వైన్ షాపులు యజమానులు రెచ్చిపోయి ఇష్టానుసారంగా మద్యం వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా మద్యం పేరుతో దందా చేస్తున్న వైన్ షాపులపై చర్యలు తీసుకొని, బెల్టు షాపులను రద్దు చేయాలని తిరుపతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు మాటూరి సతీష్, మండల కన్వీనర్ బోగిరి నితిన్, పసుల బన్నీ, నవీన్, రాకేష్, అజయ్ పాల్గొన్నారు.

# ఛార్మింగ్ లుక్‌లో..



అగ్ర హీరో ప్రభాస్ ఈ ఏడాది వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్' చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. వేసవిలో ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ప్రభాస్ ఛార్మింగ్ లుక్‌లో కనిపిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటివరకు చేయని హారర్ కామెడీ జోనర్ కావడంతో ఈ సినిమాపై అందరిలో ఆసక్తి నెలకొంది. 'ఈ సినిమాలో ప్రభాస్ సరికొత్త రొమాంటిక్ అవతారంలో కనిపిస్తారు. వినోదంతో పాటు కావాల్సినంత యాక్షన్ హంగులుంటాయి. అభిమానులకు ఓ పండగలా దర్శకుడు మారుతి ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారు' అని చిత్ర బృందం పేర్కొంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్, రచన–దర్శకత్వం: మారుతి.

## అందుకే సినిమాలు ఎక్కువగా చేయడం లేదు : బ్రహ్మానందం




కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రహ్మ ఆనందం'. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమా వేడుకలో పాల్గొన్న బ్రహ్మి మాట్లాడుతూ.. తాను సినిమాలు చేయడం లేదని ఈ మధ్య కొందరూ అంటున్నారు. అలాగే బ్రహ్మి బాగానే చేస్తున్నాడు కానీ ఇంతకుముందు చేసినట్లు చేయట్లేదు అని కామెంట్లు కూడా వినిపించాయి. అయితే దీనికి కారణం నా వయసు. మన వయసును మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఎందుకంటే ఇంతకుముందు చేసినట్లు ఇప్పుడు చేయాలంటే కుదరదు. ఇంతకుముందు చాలా యాక్టివ్‌గా చేసేవాడిని కానీ ఇప్పుడు అలా లేదు. అందుకే సినిమాలు తగ్గించాను. అంతేగానీ నాకు అవకాశలు రాకపోవడం.. లేదా చేయలేక కాదు.. 30 ఇయర్స్ ఇండస్ట్రీ అన్న పదాలు మెడలో తగిలించుకోవడానికే పనికి వస్తాయి. అందుకే ఎప్పటికప్పుడు మనల్ని మనం చెక్ చేసుకుంటూ ఉండాలి అంటూ బ్రహ్మి చెప్పుకోచ్చాడు.

## అజిత్ 'పట్టుదల' ఫస్ట్‌లుక్ విడుదల



తమిళ అగ్ర నటుడు అజిత్ ప్రస్తుతం కార్ రేసింగ్ పోటీల్లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గా దుబాయ్‌లో జరిగిన కార్ రేసింగ్ పోటీల్లో మూడో స్థానంలో నిలిచి సత్తాచాటింది అజిత్ రేసింగ్ జట్టు. దీంతో నటుడిగానే కాకుండా రేసర్‌గా రాణించిన అజిత్‌పై ప్రశంసలు కురిపించారు ప్రముఖులు. ఇదిలావుంటే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'విడాముయర్చి' . ఏకే 62గా వస్తున్న ఈ సినిమాకు మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. అయితే ఈ సినిమాను తెలుగులో పట్టుదల పేరుతో విడుదల చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. మరోవైపు ఈ సినిమా ట్రైలర్‌ని నేడు 6.40 నిమిషాలకు జెమిని టీవీ వేదికగా లాంఛ్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఎంత వాడు గాని తర్వాత అజిత్– త్రిష కాంబినేషన్‌లో ఈ సినిమా రానుండటంతో మూవీ భారీ అంచనాలు ఉన్నాయి.

## వరుస దాడులతో బెంబేలెత్తుతున్న నటులు

- సైఫ్ అలీఖాన్ దాడిలో కీలక విషయాలు
- దాడి వెనుక ఇంట్లోవారి హస్తం..?





బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. దాడి జరిగిన బాంద్రా నివాసానికి చేరుకొని కీలక సమాచారాన్ని సేకరిస్తున్నారు. నిందితుడి కోసం సీసీటీవీ ఫుటేజ్‌ను కూడా పరిశీలించారు. ఈ క్రమంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. దాడి ఘటన జరగడానికి రెండు గంటల ముందు వరకూ సైఫ్ నివాసముంటున్న అపార్ట్‌మెంట్‌లోకి ఎవరూ ప్రవేశించలేదని తేలింది. సీసీటీవీ ఫుటేజ్‌లో ఎవరూ అనుమానాస్పదంగా కూడా కన్పించలేదు. దీంతో ఇంట్లో ఉన్న వారే ఈ దాడికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా.. సైఫ్ అలీ ఖాన్ ఇంట్లో ఒక డక్ట్ ఉందని, అది అతని బెడ్ రూమ్‌లో తెరుచుకుంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. నిందితుడు అక్కడి నుంచే అతని ఇంట్లోకి ప్రవేశించి ఉండొచ్చన్న అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. ఇక ఈ దాడిలో సైఫ్ అలీఖాన్‌తోపాటు అతని నివాసంలోని మహిళా సిబ్బంది కూడా కత్తిపోట్లకు గురైనట్లు పోలీసులు తెలిపారు. ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సదరు మహిళ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వెల్లడిరచారు. మరోవైపు సైఫ్ అలీఖాన్ సిబ్బందిలోని ఐదుగురిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. నిందితుడిని పట్టుకునేందుకు అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నట్లు ముంబై పోలీసులు తెలిపారు.

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన విషయం తెలిసిందే. అతడిపై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన లీలావతి దవాఖానకు తరలించారు. సైఫ్ అలీఖాన్‌కు రెండు చోట్ల లోతుగా గాయలయ్యాయి. వెన్నెముక పక్కన కూడా కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో దుండగుడు దొంగతనానికి యత్నించాడని, ఈ క్రమంలోనే సైఫ్‌పై దాడి జరిగినట్లు వెల్లడిరచారు. 3.30 గంటలకు ఆయనను దవాఖానకు తరలించారని చెప్పారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు సర్జరీ చేస్తున్నారు. శస్త్ర చికిత్స తర్వాతే సైఫ్ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత రానుంది.

### సైఫ్ అలీఖాన్‌పై దాడి ఎంతగానో కలిసివేసింది : చిరంజీవి

హైదరాబాద్: బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దుండుగుడు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన గుర్తుతెలియని వ్యక్తి.. సైఫ్‌ను కత్తితో పొడిచాడు. దీంతో ఆయకు ఆరోచోట్ల గాయాలయ్యాయి. ప్రస్తుతం లీలావతి దవాఖానలో చికిత్స పొందుతున్నారు. దీనిపై సినీ నటులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్‌పై దాడి తనను ఎంతగానో కలచివేసిందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

### బాంద్రా ప్రాంత సురక్షితంపై అనుమానాలు

అయితే సైఫ్ అలీఖాన్‌పై దాడి జరిగిన అనంతరం అతడు ఉంటున్న బాంద్రా ప్రాంతం సురక్షితమేనా అని ఇప్పుడు సందేహాలు వస్తున్నాయి. ఎందుకంటే ఇప్పటికే ఈ ప్రాంతంలో నివసిస్తున్న బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్ ఖాన్‌పై లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ దాడి జరగడమే కాకుండా.. అతడి మిత్రుడు మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్దిఖీని ఇటీవలే కాల్చి చంపింది. అయితే ఈ ఘటనలతో ఇప్పటికే బాంద్రా ఏరియా హై అలర్ట్ అవ్వగా.. తాజా ఘటన షాక్‌కి గురిచేసింది. ముంబైలోని బాంద్రా ఏరియా బాలీవుడ్ సెలబ్రిటీలతో పాటు ప్రముఖుల నివాసాలకు ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సల్మాన్ ఖాన్, సైఫ్ అలీఖాన్‌తో పాటు షారుఖ్ ఖాన్, అమీర్ ఖాన్, రణబీర్ కపూర్, సంజయ్ దత్, రేఖ, జీనత్ అమన్, అనన్య పాండే, ఫర్హాన్ అక్తర్ తదితరులు ఈ ప్రాంతంలోనే నివసిస్తున్నారు. అయితే లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సల్మాన్‌పై బెదిరింపులతో పాటు ఇప్పుడు సైఫ్‌పై జరిగిన ఘటనలు చూస్తుంటే.. బాంద్రా ప్రాంతం సురక్షితమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం ఈ ఘటనలు సీరియస్‌గా తీసుకోకపోతే.. భవిష్యత్తులో మరిన్ని సంఘటనలు జరుగనున్నట్లు సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి.

### మిగిలిన వారు సేఫ్‌గా ఉన్నారు : కరీనాకపూర్

ఈ నేపథ్యంలో దాడి ఘటనపై సైఫ్ భార్య, బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ టీమ్ స్పందించింది. 'నిన్న రాత్రి సైఫ్ అలీ ఖాన్, కరీనా కపూర్ ఖాన్ నివాసంలో చోరీకి యత్నం జరిగింది. ఓ దుండగుడు సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో సైఫ్ చేతికి గాయం అయ్యింది. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కుటుంబంలోని మిగిలినవారు అంతా సేఫ్‌గానే ఉన్నారు' అని పేర్కొంది. శస్త్ర చికిత్స తర్వాతే సైఫ్ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత రానుంది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన ముంబై క్రైమ్‌బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పరారైన దొంగ కోసం గాలిస్తున్నారు.

### దాడి జరగక ముందు కరీనాకపూర్ ఫ్రెండ్స్‌తో పార్టీ

కాగా, దాడి ఘటనకు ముందు సైఫ్ అలీఖాన్ భార్య, బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ తన ఫ్రెండ్స్‌తో పార్టీ చేసుకున్నట్లు తెలిసింది. తన సోదరి కరిష్మా కపూర్, స్టార్ నటి సోనమ్ కపూర్, రియా కపూర్‌లతో కలిసి డిన్నర్ డేట్‌ను ఎంజాయ్ చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోను కరీనా కపూర్ తన ఇన్‌స్టా స్టోరీస్‌లో షేర్ చేసింది. ఈ ఫొటోకు 'గర్ల్స్ నైట్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్‌గా మారింది.

# ఫిబ్రవరి 12 నుంచి 15వరకు.. మినీ మేడారం

- జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్
- పనులు త్వరితగతిన పూర్తి చేయాలంటూ ఆదేశం



**వరంగల్ వాయిస్, ములుగు :** ఫిబ్రవరి 12 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్న మినీ మేడారం జాతరకు వచ్చే భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం తాడ్వాయి మండలంలోని మేడారంలో ఆయన ఆకస్మికంగా పర్యటించి క్యూలైన్, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలు, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మినీ మేడారం జాతరను పురస్కరించుకొని ప్రతిరోజు వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉన్నందున అధికారులు ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. భక్తులు క్యూ లైన్ లో గద్దెల ప్రాంతానికి వెళ్తున్న సమయంలో తోపులాట జరగకుండా చూసుకోవాలని, అక్కడ తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. గద్దెల ప్రాంతంతో పాటు పరిసర ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జంపన్న వాగు ప్రాంతంలో పుణ్య స్థానాలు ఆచరించిన అనంతరం మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ శుభ్రమైన మంచి నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాలుగు రోజుల పాటు జరిగే మినీ మేడారం జాతరకు ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని దీనిని దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఎంపీడీఓ సుమన వాణి, పంచాయతి కార్యదర్శి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# ఆన్ లైన్ లోనే సమస్యల పరిష్కారం

- మల్టీ పర్పస్ వర్కర్ల వేతన బకాయిల విడుదల
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** పంచాయతీరాజ్ శాఖ తరహాలోనే ప్రతి విభాగంలో ఉద్యోగుల సమస్యలను ఆన్ లైన్ లోనే పరిష్కరించే విధానాన్ని అవలంబించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. ఎర్ర మంజిల్ లోని మిషన్ భగీరథ కార్యాలయంలో గురువారం అన్ని విభాగాల శాఖధిపతులతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులంతా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలన్నారు. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా పని చేయాలని సూచించారు. మీ మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. నిబద్ధతతో పనిచేసి శాఖ గౌరవాన్ని నిలబెట్టాలని, శాఖకు వన్నె తెచ్చేలా పనిచేయాలన్నారు. శాఖపరంగా వాస్తవాలనే నివేదించాలంటూ సూచించారు. నాయకుల మెప్పుకోసం వాస్తవాలను దాచి పెట్టొద్దన్నారు. అధికారులు, అమాత్యులు వేరు కాదన్నది మరువరాదన్నారు. మీరు పొరపాట్లు చేసి మమ్మల్ని ఇబ్బందుల పాలు చేయొద్దంటూ చురకలు అంటించారు. ఎవరూ తప్పులు చేయొద్దు, జైలు పాలు కావద్దంటూ ఉచిత సలహా ఇచ్చారు. మీ కింది ఉద్యోగులతో సంప్రదింపులు జరపండి, వారి సమస్యలను పరిష్కరించండి అంటూ కోరారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పెండింగ్ బిల్లుల చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఇప్పటికే రూ.300 కోట్ల బిల్లులను విడుదల చేశామన్నారు. అదే విధంగా మల్టీ పర్పస్ వర్కర్ల వేతన బకాయిలను కూడా విడుదల చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, డైరెక్టర్ సృజన, టీజీఐఆర్డి డైరెక్టర్ నిఖిల, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, ఈఎన్సీలు కృపాకర్ రెడ్డి, కనక రత్నం, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆది దేవుడికి ఆరుద్రోత్సవం

**అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ నగరంలోని ఆకారపు కాశీ విశ్వేశ్వర ఆలయంలో పుష్య మాసం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆరుద్రోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మ ముహూర్తంలో నటరాజ స్వామి శివకామ సుందరిలకు జరిపించిన నవరసాభిషేకంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులందరూ కాశీ విశ్వేశ్వరస్వామివారికి క్షీరాభిషేకం చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా కాశీ విశ్వేశ్వర స్వామికి ఉత్తర ద్వార దర్శనం అత్యంత కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు లంకా శివకుమార్ ఉత్తర ద్వార దర్శనాన్ని నిర్వహించి స్వామివారికి పంచ హారతులు సమర్పించారు. వరంగల్ మహానగరంలో ఆకారపు కాశీ విశ్వేశ్వర ఆలయంలో సుమారు 75 సంవత్సరాల నుంచి ఆరుద్రోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తమిళనాడు సంప్రదాయబద్ధంగా చిదంబరాది దైవ క్షేత్రాల మాదిరిగా వరంగల్ లోని ఈ ఆలయంలోనే ప్రథమంగా ఈ ఆరుద్రోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆలయ వంశ పారంపర్యక ధర్మకర్త ఆకారపు హరీష్ కుమార్-స్వాతి దంపతులు స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ఘనంగా జరింపించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఆలయ ఈఓ పి.కిషన్ రావు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ధనుర్మాసం ఆరుద్ర నక్షత్ర ఉత్సవం సందర్భంగా ఆకారపు కాశీ విశ్వేశ్వరాలయంలో భక్తులు పోటెత్తారు. ప్రతి ఏటా ఆరుద్ర నక్షత్రంలో ఈ శైవక్షేత్రంలో ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గందె నవీన్-కల్పన దంపతులు, జారతి రమేష్, శ్రీనివాస్, సంతోష్ కుమార్, ప్రవీణ్ కుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# బోనాల ఉత్సవాలకు రండి

**మంత్రి సీతక్కను ఆహ్వానించిన నైటా**

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** న్యూయార్క్ తెలంగాణ తెలుగు సంఘం (నైటా) కొత్త అధ్యక్షురాలిగా ఎంపికైన వాణి ఏనుగును పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గురువారం అభినందించారు. అమెరికా ప్రధాన నగరమైన న్యూయార్క్ లో తెలుగువారికి ఓ సంఘం ఏర్పాటు చేయటంతో పాటు, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను కొనసాగించేందుకు నైటా చేస్తున్న కృషిని మంత్రి సీతక్క అభినందించారు. హైదరాబాద్ లో మంత్రి నివాసంలో జరిగిన కార్యక్రమంలో నైటా కొత్త కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళా శక్తికి ఆదర్శంగా నిలిచి, నైటా సేవలను మరింత విస్తృత పరచాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. వాణి ఏనుగుతో పాటు కుటుంబ సభ్యులను సన్మానించారు. రానున్న జూన్ లో నైటా తరపున న్యూయార్క్ లో జరిగే బోనాల ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని మంత్రిని నైటా కార్యవర్గం ఆహ్వానించింది. ఇందుకు మంత్రి సీతక్క సుముఖత వ్యక్తం చేశారు.

# కార్మిక భవనాన్ని పునఃనిర్మించాలి

**అఖిలపక్షం ఆధ్వర్యంలో సీఎంకు పోస్టు కార్డులు**




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఆజం జాహి మిల్ కార్మికుల కోసం అప్పట్లో నిర్మించిన కార్మిక భవనాన్ని కూల్చి వేయడం సరికాదని, ఆ స్థలంలో వెంటనే కార్మిక భవనం పునఃనిర్మించాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. కాశిబుగ్గలో ఆజాం జాహి మిల్ కార్మిక భవన స్థల పరిరక్షణ అఖిలపక్ష కమిటీ సమావేశం ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రముఖ రచయిత ప్రొఫెసర్ రామా చంద్రమౌళి ముఖ్య అతిథిగా విచ్చేసి సీఎంకు రాసిన పోస్ట్ కార్డుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డికి రాసిన పోస్ట్ కార్డులను ప్రదర్శించారు. అనంతరం రామా చంద్రమౌళి మాట్లాడుతూ మిల్ కార్మిక భవనాన్ని కూల్చివేయడాన్ని ఖండించారు. ఆ స్థలంలో నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. మాజీ మేయర్ టి.రాజేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక భవనాన్ని నూతనంగా నిర్మించేందుకు సీఎం రేవంత్ రెడ్డి రూ.10 కోట్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమములో అఖిలపక్షం కన్వీనర్ ఆకెన వెంకటేశ్వర్లు, చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ల లక్ష్మణ్, బీజేపీ నగర నాయకులు సముద్రాల పరమేశ్వర్, కార్మిక కుటుంబ సభ్యులు గంజి సాంబయ్య, గుత్తికొండ రవి, నగేష్, చిమ్మని గోపి, అజయ్, బొప్పరాతి రమేష్, రామా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com